అశోక్ లేలాండ్ విస్తరణ బాట

హైదరాబాద్, ఏప్రిల్ 26: అశోక్ లేలాండ్ రాష్ట్రంలో తన వ్యాపారాన్ని మరింత విస్తరించింది. రాష్ట్రవ్యాప్తంగా కంపెనీకి చెందిన లైట్ కమర్షియల్ వాహనాలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని తాజాగా నిజామాబాద్‌లో తన తొలి షోరూంను ప్రారంభించింది. దీంతో రాష్ట్రంలో సంస్థ ఏర్పాటు చేసిన నాలుగో షోరూం ఇదేనని అశోక్ లేలాండ్ ఎల్‌సీవీ బిజినెస్ హెడ్ విప్లవ్ షా తెలిపారు. ఈ షోరూంలో సేల్స్, సర్వీసెస్, విడిభాగాలు కూడా లభించనున్నాయి. ప్రస్తుతం సంస్థ ఎల్‌సీవీ విభాగంలో నాలుగు మాడళ్లను విక్రయిస్తున్నది. వీటిలో రూ.6.56 లక్షలు మొదలుకొని రూ.26.50 లక్షల గరిష్ఠ స్థాయిలో వీటిని విక్రయిస్తున్నది.

ప్రయాణికులకు అసౌకర్యం కలుగొద్దు

ఆహారం, వైద్యపరమైన సేవలకు సిద్ధంగా ఉండాలి

పాక్ గగనతలం మూసేయడంతో ఎయిర్‌లైన్స్‌కు డీజీసీఏ సూచనలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26: పాకిస్థాన్ గగనతలాన్ని మూసేయడంతో మన దేశం నుంచి రాకపోకలు సాగించే అంతర్జాతీయ విమానాల్లో పాటించవలసిన ప్రమాణాలను పౌర విమానయాన నియంత్రణ మండలి డీజీసీఏ (డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్) శనివారం విడుదల చేసింది. విమానయాన సంస్థలకు జారీ చేసిన ఈ ఆదేశాల ప్రకారం.. అంతర్జాతీయ గగనతల మూసివేతలు, ఇతర ఆంక్షల కారణంగా విమానయాన సంస్థల కార్యకలాపాలపై ప్రభావం పడుతుంది. అంతర్జాతీయ, ప్రాంతీయ విమానాలను షెడ్యూలు మార్గంలో కాకుండా వేరొక మార్గంలో నడపవలసిన అవసరం ఏర్పడుతుంది. ప్రయాణ సమయం అధికంకానున్నది. నిర్వహణ, ఇంధన అవసరాల కోసం మార్గమధ్యంలో ఆగవలసిన అవసరం రావచ్చు. విమానం బయల్దేరే సమయం, గమ్యస్థానానికి చేరుకునే సమయం, షెడ్యూలు ప్రకారం ప్రయాణ సమయం, వేరొక మార్గంలో నడపటం వల్ల పెరిగే ప్రయాణ సమయం వంటివాటి గురించి ప్రయాణికులకు ముందుగానే తెలియజేయాలి. చెక్-ఇన్, బోర్డింగ్ గేట్ల వద్ద ఈ సమాచారాన్ని ఉంచాలి. అవకాశం ఉంటే ఎస్ఎంఎస్/ఈ-మెయిల్ ద్వారా చెప్పాలి. భోజనం, పానీయాలు వంటివాటిని మొత్తం ప్రయాణ సమయంలో ప్రయాణికులకు అందుబాటులో ఉంచాలి. వైద్య సాయానికి తగిన ఏర్పాట్లు కూడా చేయాలని సూచించింది. అలాగే ప్రత్యామ్నాయ విమానాశ్రయాలను సిద్ధంగా ఉంచుకోవాలి. కస్టమర్ సపోర్ట్, సర్వీస్‌కు సిద్ధంగా ఉండాలి. శాఖల్లో అంతర్గత సమన్వయం ఏర్పరచుకోవాలి. పహెల్గాం ఉగ్రవాద దాడి అనంతరం ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పాకిస్థాన్ గగనతలాన్ని భారతీయ విమానాలకు మూసివేయడం వల్ల ఢిల్లీ సహా ఉత్తరాది నుంచి రాకపోకలు సాగించే విమానాల ప్రయాణ సమయం పెరుగుతున్న సంగతి తెలిసిందే.

పెరిగిన విమాన ప్రయాణికులు

విమాన ప్రయాణికులు మరింత పెరిగారు. మార్చి నెలలో దేశీయ విమానయాన సంస్థలు 1.45 కోట్ల మందిని తమ గమ్యస్థానాలకు చేర్చాయి. అంతక్రితం ఏడాది ఇదే నెలలో ప్రయాణించిన 1.33 కోట్ల మందితో పోలిస్తే 8.79 శాతం అధికమయ్యారని నెల వారి సమీక్షలో భాగంగా డీజీసీఏ వెల్లడించింది. వీరిలో దేశీయ విమాన దిగ్గజం ఇండిగోనే 93.1 లక్షల మంది ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేర్చింది. ఆ తర్వాతి స్థానంలో ఎయిర్ ఇండియా గ్రూపు విమానాల్లో 38.8 లక్షల మంది ప్రయాణించారు. కంపెనీ మార్కెట్ వాటా 26.7 శాతంగా ఉన్నది. వీటితోపాటు ఆకాశ ఎయిర్ విమానాల్లో 7.2 లక్షల మంది ప్రయాణించగా, స్పైస్‌జెట్‌లో 4.8 లక్షల మంది ప్రయాణించారని తెలిపింది. సరైన సమయానికి వచ్చిన విమాన సర్వీసుల జాబితాలో ఇండిగో 88.1 శాతం వాటాతో తొలిస్థానంలో నిలువగా..ఆకాశ ఎయిర్ 86.9 శాతం, ఎయిర్ ఇండియా 82 శాతం, స్పైస్‌జెట్ 72.1 శాతంతో ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి.

అక్షయ తృతీయ ఆఫర్లు

నగల కొనుగోళ్లపై కస్టమర్లకు ఇస్తున్న జ్యువెల్లర్స్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26: రికార్డు స్థాయికి బంగారం ధరలు చేరుకోవడంతో ఆభరణాల విక్రయదారుల్లో టెన్షన్ నెలకొన్నది. లక్షకు చేరువలో పుత్తడి కదలాడుతుండటంతో కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి ఆభరణ విక్రయ సంస్థలు అన్ని విధాలుగా ప్రయత్నాలను ప్రారంభించాయి. ఈ నెల 30న అక్షయ తృతీయ ఉండటంతో రిటైల్ దిగ్గజాలు ప్రత్యేక ఆఫర్లను తెరపైకి తీసుకొచ్చాయి. వీటితో తనిష్క్, మలబార్ గోల్డ్, రిలయన్స్, క్యారట్‌లైన్, కల్యాణ్‌జ్యువెల్లర్స్ వంటి దిగ్గజాలు ఉన్నాయి.

తనిష్క్ ఆఫర్లు ఇవే..

టాటా గ్రూపునకు చెందిన ఆభరణాల విక్రయ సంస్థ తనిష్క్..అక్షయ తృతీయ సందర్భంగా ఆభరణాలపై ప్రత్యేక ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ నెల 30 వరకు అందుబాటులో ఉండనున్న ఈ ఆఫర్ కింద గోల్డ్ లేదా డైమండ్ ఆభరణాల తయారీపై చార్జీలను 20 శాతం వరకు తగ్గింపు కల్పిస్తున్నది.

రిలయన్స్ జ్యువెల్స్..

రిలయన్స్ జ్యువెల్స్ కూడా ప్రత్యేక ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. బంగారు ఆభరణాల తయారీపై 25 శాతం వరకు తగ్గింపు కల్పించిన సంస్థ..డైమండ్ జ్యూవెల్లరీపై 30 శాతం తగ్గింపునిచ్చింది. దీంతోపాటు పాత గోల్డ్‌పై 100 శాతం ఎక్స్ఛేంజ్ కూడా అందిస్తున్నది. ఈ ఆఫర్ వచ్చే నెల 5 వరకు అందుబాటులో ఉండనున్నది.

మలబార్ గోల్డ్..

మలబార్ గోల్డ్ కూడా గోల్డ్, డైమండ్ల ఆభరణాల తయారీపై విధించే చార్జీలను 25 శాతం వరకు డిస్కౌంట్‌ను ఇస్తున్నది.

కల్యాణ్ జ్యువెల్లర్స్..

అక్షయ తృతీయ సందర్భంగా గోల్డ్ జ్యూవెల్లరీ తయారీపై విధించే చార్జీలను 50 శాతం వరకు కోత పెట్టింది. ఇందుకోసం అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొంది. అలాగే మొత్తం కొనుగోలులో నాలుగోవంతు ముందస్తుగానే చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది.

క్యారట్‌లేన్ ఆఫర్లు..

కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి క్యారెట్‌లైన్ ప్రత్యేక ఆఫర్లను ప్రవేశపెట్టింది. రూ.15 వేల నుంచి రూ.30 వేల లోపు బంగారాన్ని కొనుగోలు చేసిన వారికి 10 గ్రాముల వెండి నాణేన్ని, రూ.30 వేల నుంచి రూ.60 వేల లోపు బంగారంపై అరగ్రాము బంగారం నాణేన్ని, రూ.60 వేల నుంచి రూ.90 వేల లోపు కొనుగోళ్లపై అరగ్రాము గోల్డ్ కాయిన్ అందిస్తున్నట్టు ప్రకటించింది.

'స్కల్ బేస్ ఎండోస్కోపీ'పై యశోదలో అంతర్జాతీయ సదస్సు

రోబోటిక్ న్యూరోసర్జరీ, న్యూరో ఎండోస్కోపీ ఎక్సలెన్స్ సెంటర్ ప్రారంభం

హైదరాబాద్ సిటీబ్యూరో, ఏప్రిల్ 26, (నమస్తే తెలంగాణ): 'స్కల్ బేస్ ఎండోస్కోపీ' అనే అంశంపై సికింద్రాబాద్‌లోని యశోద దవాఖానలో అంతర్జాతీయ సదస్సు ప్రారంభమైంది. రెండు రోజులపాటు జరిగే ఈ సదస్సుకు శనివారం తొలి రోజు రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్ చోంగ్తూ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యశోదాలో ఏర్పాటు చేసిన అధునాతన రోబోటిక్ న్యూరోసర్జరీ, న్యూరో ఎండోస్కోపీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఆమె ప్రారంభించారు. అనంతరం డాక్టర్ క్రిస్టినా జడ్ చోంగ్తూ మాట్లాడుతూ.. బ్రెయిన్ ట్యూమర్ చికిత్సల కోసం న్యూరోఎండోస్కోపిక్ సర్జరీలు ఎంతో ప్రయోజనకరంగా మారాయని, మినిమమ్ ఇన్వేసివ్ పద్ధతుల వల్ల రోగులు త్వరగా కోలుకుంటున్నారని తెలిపారు. పుర్రెకు సంబంధించిన వ్యాధులు, లోతైన బ్రెయిన్ ట్యూమర్లు, హైడ్రోసెఫలస్ లాంటి సమస్యలకు న్యూరో ఎండోస్కోపీ ద్వారా సురక్షిత పరిష్కారాలు లభిస్తున్నాయని సీనియర్ న్యూరోసర్జన్ డాక్టర్ అయ్యాదురై వివరించారు. యశోదా హాస్పిటల్స్ గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ పవన్ గోరుకంటి మాట్లాడుతూ.. భారత్‌లో తొలిసారి ట్రాన్స్ ఆర్బిటల్ స్కల్ బేస్ సర్జరీని ప్రదర్శించడం తమకు ఎంతో గర్వకారణమని చెప్పారు. కార్యక్రమంలో యశోదా హాస్పిటల్స్ యూనిట్ హెడ్ డాక్టర్ విజయ్ కుమార్, న్యూరాలాజీ, న్యూరోసర్జరీ విభాగాల వైద్యులతోపాటు దేశ, విదేశాలకు చెందిన 500 మందికిపైగా న్యూరోసర్జన్లు, న్యూరాలజిస్టులు పాల్గొన్నారు.

రద్దయిన ప్లాంట్లకు దరఖాస్తులా?

'పీఎం కుసుమ్' పథకంపై సర్కారు నిర్లక్ష్యం

ఫలితంగా 3 వేల మెగావాట్ల ప్లాంట్లు లాస్

హైదరాబాద్, ఏప్రిల్ 26 (నమస్తే తెలంగాణ): 'పీఎం కుసుమ్ పథకం కింద తెలంగాణకు 2024 జూన్‌లో 4 వేల మెగావాట్ల సోలార్ ప్లాంట్లను మంజూరు చేశాం. ఎలాంటి పురోగతి లేకపోవడంతో 6 నెలల తర్వాత దీంట్లో 3,000 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను రద్దుచేశాం. 2025 ఫిబ్రవరిలో ప్రభుత్వ స్థలాల్లో మహిళా సంఘాలకు సోలార్ ప్లాంట్ల ఏర్పాటునుకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర నుంచి ప్రతిపాదనలు వచ్చాయి. పీఎం కుసుమ్ పథకం ప్రత్యేకించి రైతుల కోసమే రూపొందించిన పథకం. నిబంధనల ప్రకారం ప్రభుత్వ స్థలాల్లో ప్లాంట్లు ఏర్పాటు చేయొద్దు. రైతుల స్థలాల్లోనే ఏర్పాటు చేయాలని తెలంగాణకు సూచించాం' అని కేంద్ర ఇంధనశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఇటీవల వ్యాఖ్యానించారు. కానీ రద్దయిన ప్లాంట్ల ఏర్పాటుకు సైతం తెలంగాణ రెడ్‌కో సంస్థ రైతుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించింది. ప్లాంట్ల ఏర్పాటునకు సంబంధించి రైతులు, కంపెనీల నుంచి డీడీలను కూడా పొందింది. ఈ వ్యవహారంపై విద్యుత్తు రంగ నిపుణులు అభ్యంతరాలు వ్యక్తంచేస్తున్నారు. తొలుత పీఎం కుసుమ్ పథకం కింద రాష్ట్రంలో 4,000 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు కేంద్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల మంత్రిత్వశాఖ (మినిస్ట్రీ ఆఫ్ న్యూ రెన్యువబుల్ ఎనర్జీ) 2024 జూన్‌లో అనుమతి ఇచ్చింది. వీటిని రైతులు తమ సొంత స్థలాల్లోనే ఏర్పాటు చేయాల్సి ఉండగా.. రాష్ట్ర ప్రభుత్వం ఈ నిబంధనలపై నిర్లక్ష్యంగా వ్యవహరించింది. ఈ ప్లాంట్ల ఏర్పాటులో ఎలాంటి పురోగతి లేకపోవడమే కాకుండా తీవ్ర జాప్యం చేసింది. మొత్తంగా ఏడాది గడిచిపోగా, ఈలోగా కేంద్రం ఇచ్చిన గడువు కూడా ముగిసిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 3,000 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్‌ను కోల్పోవాల్సి వచ్చింది. తాజాగా ఈ ఏడాదికి వెయ్యి మెగావాట్లకే కేంద్రం అనుమతినిచ్చింది. మినిస్ట్రీ ఆఫ్ న్యూ రెన్యువబుల్ ఎనర్జీ పోర్టల్‌లోనూ తెలంగాణ వాటా 1,000 మెగావాట్లే అని చూపుతున్నది. కానీ ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం మాత్రం 4,000 మెగావాట్లకు దరఖాస్తులను స్వీకరించింది. రద్దయిన ప్రాజెక్టుకు దరఖాస్తులు ఏంటి? అన్న అభ్యంతరాలు పలువురి నుంచి వ్యక్తమవుతున్నాయి.

మహిళా ప్లాంట్లు ఏర్పాటుపై నీలినీడలు

పీఎం కుసుమ్ పథకంలో వెయ్యి మెగావాట్లను మహిళా సంఘాలకు ప్రభుత్వం కేటాయించింది. ప్రభుత్వ స్థలాలు, ఆలయ స్థలాలను లీజుకు ఇప్పించి ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం గతంలో ప్రకటించింది. కానీ ఇది పీఎం కుసుమ్ నిబంధనలకు విరుద్ధమని కేంద్రం తేల్చింది. కానీ, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను కేంద్రం తిరస్కరించింది. దీంతో మహిళా సంఘాలకు కేటాయించిన 1,000 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటుపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ ప్లాంట్ల ఏర్పాటులో కేంద్ర నిబంధనలు ఒకలా, రాష్ట్ర ప్రభుత్వం మరోలా వెళ్తుండటంతో ప్రతిష్ఠంభన నెలకొన్నది. ప్రైవేట్ స్థలాలను లీజుకు తీసుకోవడం సమస్యగా మారింది. రాష్ట్ర ప్రభుత్వ తీరుతో మహిళా సంఘాలకు నష్టం కలుగుతుందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇదే విషయంపై స్పష్టతను కోరేందుకు రెడ్‌కో వీసీ అండ్ ఎండీ అనీలను నమస్తే తెలంగాణ ఫోన్‌లో సంప్రదించగా, ఆమె స్పందించలేదు.



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00AM,6.00PM
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00AM,6.00PM
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
PRASAD ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 10.25,12.55,3.25,8.30,11.00
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 11.05,1.55,7.40,10.30
PVR సెంట్రల్‌హోమ్ - పంజాగుట్ట 11.10,2.00,7.40,10.30
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.25,2.20,5.10,8.00,10.50
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి 11.10,2.00,4.50,7.40,10.30
PVR గరేలియా - పంజాగుట్ట 11.00,1.50,4.40,7.30,10.20
PVR పీవిఆర్ - ఎర్రమంజిల్ 11.30,2.20,5.10,8.00,10.50
PVR పీవిఆర్ - మూసారంబాగ్ 11.00,1.50,5.00,7.40,10.50
PVR ప్రెస్టిజ్ ఫ్రైమ్ - గచ్చిబౌలి 10.30,1.20,7.30,10.20
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 11.00,1.50,7.40,10.30
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 11.10,2.00,7.10,10.10
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 11.10,2.00,8.10,11.00
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 10.25,12.55,3.25,8.30,11.00
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 11.30,2.20,5.10,8.00,10.50
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 11.30,2.20,5.10,8.00,10.50
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.30,2.20,5.10,8.00,10.50
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.00AM,6.00PM
SVC యాదగిరి - సంతోష్‌నగర్ 11.00AM,6.00PM
SVC లక్ష్మి/ఇంద్రనాగేంద్ర - శ్రీనివాసపురి 11.15,2.15,6.30,9.30
Cinepolis సుధ - శాలిబండ 12.00,2.50,5.40,8.30,11.20
Cinepolis టీఎస్ఆర్ ఎ/సి - కొంపల్లి 10.30,11.30,1.20,2.20,4.10, 5.10,7.00,8.00,9.50,10.50
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.10,2.00,4.50,7.40,10.30
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 11.30,2.20,5.10,8.00,10.50
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 11.00,1.55,7.40,10.30
INOX సత్యనెక్షస్ మాల్ - కూకట్‌పల్లి 11.30,2.20,5.10,8.00,10.50
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 11.20,2.10,5.00,7.50,10.40
MIRAJ మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 11.40,2.30,5.20,8.10,11.00
MIRAJ మీరజ్ సినిమాస్ - ఐడీఎల్ 11.40,2.30,5.20,8.10,11.00
MIRAJ మీరజ్ సినిమాస్ - చందానగర్ 11.40,2.30,5.20,8.10,11.00
MIRAJ రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.00,1.50,4.40,7.30,10.20
MIRAJ లక్ష్మీనరసింహా - మియాపూర్ 11.00,1.50,4.40,7.30,10.20
AMB ఎఎంఆర్ - మౌలాలి 10.00,1.00,4.00,7.00,10.00
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.35,4.30,7.25,10.20
AMB ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.35,1.05,4.30,7.20,10.30
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 10.35,1.05,4.30,7.20,10.30
అర్జున్ ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
సాయిరాం - మల్కాజ్‌గిరి 11.00AM,6.00PM
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,4.30,7.25,10.20
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 10.40,1.35,4.30,7.25,10.20
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 10.30,1.30,4.30,7.30,10.30
ASIAN అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 11.00,1.55,4.55,7.55,10.55
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 10.40,1.35,4.30,7.25,10.20
ASIAN సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.40,1.35,4.30,7.25,10.20
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 11.10,2.00,4.50,7.40,10.40
CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్ 2.30,9.45PM
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
MAXPLUS విజయలక్ష్మి - ఎల్‌బీనగర్ 11.00,1.50,4.40,7.30,10.20
SHAH షా కాంప్లెక్స్ - చింతల్ 11.00,2.00,6.00,9.00
MOVIETIME స్వైమాల్ - సనత్‌నగర్ 11.00,4.30,7.30,10.00
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 11.45,5.15,8.00,10.55
ASIAN cine mart పీవీమార్ట్ - ఆర్.సి.పురం 10.40,1.35,4.30,7.25,10.20
JP జెపి ఎ/సి - చందానగర్ 10.40,1.35,4.30,7.25,10.20
తారకరామ ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
వెంకటరమణవిద్యాతి కాంప్లెక్స్ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
ముక్తా సెన్సేషన్ - ఖైరతాబాద్ 11.30,7.00,10.00
గోకుల్ ఎ/సి - ఎర్రగడ్డ 11.00AM,6.00PM
తాక్యూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
భుజంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
వైజయంతి ఎ/సి - నాచారం 11.00AM,6.00PM
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
విఎల్‌యస్ శ్రీదేవి - చిలకలగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
ఏషియన్ స్పర్శ ఎ/సి - కాటేదాన్ 11.00,2.00,6.00,9.00
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.00AM,6.00PM
ఏషియన్ ముకుంద్ - మేడ్చల్ 11.00AM,6.00PM

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో

రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును
మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను

★బ్రాహ్మిణ్స్:31 Yrs, 6 Ft, B.Sc., PG-Govt. Job, 8 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777

★రెడ్డి:37 Yrs, 5'11", MS, SWE, USA, 150K, P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★రెడ్డి:35 Yrs, 5'6", MCA, SWE, 11 P/A, 10 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229

★పద్మశాలి:40 Yrs, 5'6", B.Tech, SWE, 30 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★పద్మశాలి:36 Yrs, 5'4", MBBS MS, Doctorకు MS చేసిన Doctorకు వధువు కావలెను. 9030315599

★బ్రాహ్మణులు:37 Yrs, 5'8", MBBS MD, Doctorకు MD చేసిన Doctor వధువు కావలెను. 9248064777

★వెలమ: 46 Yrs, 5'10', M.Tech., Professor, 60,000/- P/M గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★కమ్మ:37 Yrs, 5'11" MBA, Manager, 7 to 8 Lakhs P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9030315599

★గౌడ్స్:36 Yrs, 5'6" B.Pharmacy Manager, 40,000/- P/M గల వరునికి తగిన వధువు కావలెను. 9701960229

★CASTE NO BAR: 38 Yrs, 5'9", Diploma, Business, 30 Lakhs P/A, Well Settled వరునికి తగిన వధువు కావలెను. 7207930999

వరుడు కావలెను

★బ్రాహ్మిణ్స్:45 Yrs, 5'4", B.Tech., Pvt. Job, 40,000/- P/M గల వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777

★రెడ్డి:45 Yrs, 5'4", M.Sc., Pvt. Job, Well Settled Family తగిన వరుడు కావలెను. 9246960888

★రెడ్డి: 37 Yrs, 5'4", MS, USA, SWE, 65 K గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599

★యాదవ:31 Yrs, 5'5", MBBS, MD, Doctor వధువుకు MD చేసిన తగిన Doctor వరుడు కావలెను. 9701960229

★పద్మశాలి:34 Yrs, 5'4", B.Com, Pvt. Job గల వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777

★మున్నూరుకాపు: 40 Yrs, 5 Ft, MBA, SWE, 10.5 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999

★విశ్వబ్రాహ్మిణ్:34 Yrs, 5'4", PG (UK), Own Business, 75 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888

★గౌడ్: 39 Yrs, 5'6", B.Tech., SWE, 2 Lakhs P/M గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599

★ముదిరాజ్:31 Yrs, 5'2", MBA Pvt. Job, 33,000/- P/M గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999

★కాపు:35 Yrs, 5'1" B.Tech., Pvt. Job గల వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229

వధువు కావలెను

★కోమట్ల అమ్మాయి కావలెను. 1వ కోమట్ల అబ్బాయి 1989 పార్ట్‌టైమ్ లెక్చరర్, M.Sc., M.Ed, 33 వేలు, నల్లగొండ, ఆస్థి 80 లక్షలు, M9HB, మునుగోడు రోడ్, వీరయ్య 9121325068.

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం)
ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857

భారత్ సమ్మిట్‌లో ఇండియా మ్యాప్ వివాదం

- ఫ్లెక్సీలలో సరిగా కనిపించని కశ్మీర్
- కాంగ్రెస్ పార్టీపై విమర్శల వెల్లువ
- కోమటిరెడ్డి పోస్టుతో వెలుగులోకి
- కాసేపటికే పోస్టును డిలీట్ చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 26 (నమస్తే తెలంగాణ) : జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన మారణహోమంపై దేశమంతా రగిలిపోతున్న వేళ.. తెలంగాణ కాంగ్రెస్ మరో వివాదంలో చిక్కుకుంది. భారత్ సమ్మిట్ 2025లో ముద్రించిన భారత చిత్రపటం వివాదానికి దారితీసింది. భారత భౌగోళిక స్వరూప చిత్రపటంలో జమ్ముకశ్మీర్ చిత్రాన్ని సరిగా ముద్రించలేదని, నిరుడు డిసెంబర్‌లో కర్ణాటకలోని బెళగావిలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాల్లో ఏర్పాటు చేసిన చిత్రపటాన్నే భారత్ సమ్మిట్‌లోనూ ప్రదర్శించారని తెలంగాణ బీజేపీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది.

రాజగోపాల్‌రెడ్డి పోస్టుతో వెలుగులోకి

హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా ఏప్రిల్ 25-26 మధ్య 'భారత్ సమ్మిట్ 2025' నిర్వహించారు. దాదాపు 100 దేశాల నుంచి 450 మంది విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. సమ్మిట్‌లో ఏర్పాటు చేసిన దేశ చిత్రపటం తప్పుగా ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సమ్మిట్‌లో తాను పాల్గొన్న ఫొటోలను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఓ ఫొటోలో రాజగోపాల్‌రెడ్డి వెనుక దూరంగా కనిపిస్తున్న భారత చిత్రపటంలో జమ్ముకశ్మీర్‌ను పూర్తిగా ముద్రించనట్టుగా అస్పష్టంగా ఉన్నది. ఇది వివాదానికి కారణమైంది. స్పందించిన బీజేపీ నేతలు కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. జరిగిన నష్టాన్ని పసిగట్టిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం రాజగోపాల్‌రెడ్డికి సమాచారం అందించి అప్రమత్తం చేసింది. దీంతో ఆ తర్వాత కాసేపటికే ఆ పోస్టును ఆయన డిలీట్ చేశారు.

ఇదే మొదటిసారి కాదు

కాంగ్రెస్ పార్టీ ఇలాంటి వివాదాల్లో చిక్కుకోవడం ఇదే మొదటిసారి కాదు. గత డిసెంబర్‌లో కర్ణాటకలోని బెళగావిలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాల్లోనూ ఇలాంటి వివాదమే చోటుచేసుకుంది. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఏర్పాటు చేసిన ఫ్